పోలింగ్ సామగ్రి పంపిణీ పరిశీలన



ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన పోలీసు అధికారులు

మన్సూరాబాద్: సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఎల్‌బీనగర్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎస్.పంకజ ఆధ్వర్యంలో జరుగుతున్న పోలింగ్ సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని జనరల్ పరిశీలకుడు రామ్‌కుమార్ సథురప్పన్, అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ బుధవారం సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో ఈఆర్‌ఓ రవీంద్రకుమార్, ఎల్‌బీనగర్ డీసీపీ సాయిశ్రీ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- ఎల్‌బీనగర్‌లో మొత్తం బూత్‌లు 573
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 103
- విధుల్లో 2292 మంది సిబ్బంది



ఎల్‌బీనగర్ రిటర్నింగ్ అధికారి పంకజ

ఎల్‌బీనగర్: ఎల్‌బీ నగర్ నియోజకవర్గంలో గురువారం జరిగే ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రిటర్నింగ్ అధికారి పంకజ తెలిపారు. నియోజకవర్గంలో 573 పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. ఒక్కొక్క పోలింగ్ బూత్‌కు నలుగురు సిబ్బందిని నియమించామన్నారు. ఇందులో ఒకరు పోలింగ్ అధికారి, మరొకరు సహాయ పోలింగ్ అధికారి, మరో ఇద్దరు ఇతర పోలింగ్ సిబ్బంది ఉన్నారన్నారు. మొత్తం పోలింగ్ నిర్వహణకు సుమారు 2292 మందిని నియమించామన్నారు. నియోజకవర్గంలో 48 సెక్టార్లు, మరో 48 రూట్‌మ్యాప్‌లు ఏర్పాటు చేశామని, ప్రతి సెక్టార్‌లో 10 నుంచి 17వరకు పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. ఎన్నికలకు 712 ఈవీఎంలను వినియోగిస్తున్నామని, ఇందులో 573 పోలింగ్ బూత్‌లతోపాటు అదనంగా వీటిని అందుబాటులో ఉంచామన్నారు. సిబ్బందిని పోలింగ్ బూత్‌లకు తరలించేందుకు 1030 వాహనాలను అందుబాటులో ఉంచామన్నారు. ఎక్కడా కూడా ఈవీఎంలు మొరాయించకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. ఎక్కడైనా పని చేయకుండా ఉంటే వెంటనే వాటి స్థానాల్లో వేరే ఈవీఎంలను అందుబాటులో ఉంచుతామన్నారు.



ఈవీఎంలు, సామగ్రి తీసుకుని పోలింగ్ బూత్‌లకు వెళ్తున్న సిబ్బంది

సమస్యాత్మక కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు...

నియోజకవర్గంలో సుమారు 103 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించామని ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అదనపు భద్రతా బలగాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా..

ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న సుమారు 4005 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పంకజ తెలిపారు. 80 సంవత్సరాలు నిండిన వారు, దివ్యాంగులు 404 మంది ఓట్లు వేశారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో గతంలో జరిగిన ఎన్నికల కంటే ఎక్కువ శాతం పోలింగ్ పెంచేందుకు ఓటర్లకు అవగాహన కల్పించామని తెలిపారు. గత ఎన్నికల్లో 49.50శాతం పోలింగ్ నమోదు కాగా ఈసారి 50 శాతానికి పైగా ఓటింగ్ జరిగేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.



బూత్‌లకు తరలిన సిబ్బంది

చైతన్యపురి: అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కోసం ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని పోలింగ్ బూత్‌లకు ఎన్నికల సిబ్బంది తరలివెళ్లారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం నుంచి ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి తీసుకుని తమకు కేటాయించిన పోలింగ్ బూత్‌లకు ప్రత్యేక వాహనాల్లో వెళ్లి గురువారం జరగబోయే ఎన్నికల నిర్వహణలో నిమగ్నమయ్యారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే.

గోల్కొండ కోటకు పర్యాటక శోభ

గోల్కొండ: గోల్కొండ కోటకు పర్యాటకులు పోటెత్తారు. సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి కోట సందర్శనానికి భారీగా పర్యాటకులు తరలివచ్చారు. ఉదయం 8 గంటల నుంచే కోట బుకింగ్ కౌంటర్ ముందు పర్యాటకులు భారీగా బారులు తీరారు. మధ్యాహ్నం కోటలోని నగీనాబాగ్ పర్యాటకులతో నిండిపోయింది. క్లాపింగ్ ప్లాటికో వద్ద విదేశీ పర్యాటకులు చిన్నారులు చప్పట్లు కొడుతూ సందడి చేశారు. కోటలోని రాణిమహల్ ప్రాంగణం వద్ద గ్రీన్స్ లాన్స్‌లో కోటను సందర్శించి అలసిపోయిన పర్యాటకులు పచ్చికపై సేదతీరారు.

సాయి ఆలయంలో దివ్యాంగురాలి వివాహం



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న సాయి ట్రస్ట్ చైర్మన్ గుండ మల్లయ్య, తదితరులు

చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్ షిరిడీ సాయి సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఓ దివ్యాంగురాలికి వివాహం జరిపించామని చైర్మన్ గుండ మల్లయ్య తెలిపారు. శాంతి దివ్యాంగు సంఘం గౌలిపుర ప్రెసిడెంట్ గిరిరంజని తమను సంప్రదించగా పేదలైన నరేష్, పరమేశ్వరి (దివ్యాంగురాలు)లకు మంగళసూత్రాలు, పట్టు వస్త్రాలు అందజేశామన్నారు. అనంతరం ఇరు కుటుంబాల బంధువులకు భోజనాలు ఏర్పాటు చేశామన్నారు. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మీదుర్గ, ఆర్థిక కార్యదర్శి శంకర్‌రావు, మాజీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు పటిష్ట బందోబస్తు



పోలీస్ సిబ్బందికి సూచనలు చేస్తున్న సీపీ చౌహాన్

పోలింగ్ కోసం ఐదంచెల భద్రత

- రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎన్నికల విధుల్లో 9 వేల మంది పోలీసులు

నాగోలు: అసెంబ్లీ ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేశామని రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. బుధవారం ఆయన సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలపై ఎన్నికల అధికారులకు, పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ చౌహాన్ మాట్లాడుతూ... మంగళవారం సాయంత్రం 5 నుంచి గురువారం సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల చుట్టు పక్కల 144 సెక్షన్ విధించామన్నారు. ప్రజలు అవసరం లేకుండా వీధుల్లో గుమిగూడటంపై నిషేధం విధించామని, అవసరమైన చోట చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని చెప్పారు. అక్రమ నగదు తరలింపును అడ్డుకోవడానికి పలు చర్యలు తీసుకుంటున్నట్టు కమిషనర్ తెలిపారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంలు తీసుకెళ్లే వాహనాలకు కేంద్ర బాలగాలతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతలను సీపీ పరిశీలించారు. 25 కంపెనీల బలగాలతోపాటు, ఇతర పోలీసులు సుమారు 9వేల మంది పోలీసులతో రాచకొండ పరిధిలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. రాచకొండ పరిధిలో ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా డయల్ 100, రాచకొండ కంట్రోల్ రూమ్ 8712662100లో ఫిర్యాదు చేయాలన్నారు. పోలింగ్ కోసం ఐదంచెల భద్రత ఏర్పాటు చేశామన్నారు. ఈవీఎంలు తీసుకెళ్లే రూట్ బస్సులకు జియో ట్యాగింగ్ చేశామని సీపీ తెలిపారు. కార్యక్రమంలో ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ సాయిశ్రీ, ఏసీపీ జానకిరెడ్డి, జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ పంకజ ఇతర అధికారులు పాల్గొన్నారు.


ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధికై కృషి

స్వతంత్ర అభ్యర్థి వై శ్యాం సుందర్ రెడ్డి

- రైతులకు శాపంగా మారిన ధరణి పై పోరాటం
- నిరుద్యోగ యువత ఉద్యోగాలపై ప్రత్యేక దృష్టి
- ఫోటోగ్రఫీ వృత్తి నుంచి రాజకీయ రంగంలోకి

ఎల్బీ నగర్ : ఎల్బీనగర్ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి వై శ్యాంసుందర్ రెడ్డి మా ప్రత్యేక ప్రతినిధితో మాట్లాడుతూ... కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో స్థిర నివాసం ఏర్పరచుకొని ఉంటున్న తనకు నియోజకవర్గ ప్రజలు సుపరిచితులని, వారితో ఉన్నటువంటి అనుబంధం ఎనలేనిదని గుర్తు చేశారు. వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్ గా స్థానిక ప్రజల్లో తనకు మంచి గుర్తింపు ఉందని, ఆ గుర్తింపుతోనే ఎల్బీనగర్ ప్రజలు తనను ఎమ్మెల్యేగా ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గ పరిధిలోని దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను కూడా రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి వచ్చానని, ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు జరగబోయే ఎన్నికల్లో తనకు కేటాయించిన కెమెరా గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని ఈ సందర్భంగా వై శ్యాం సుందర్ రెడ్డి కోరారు.

42 వై శ్యాంసుందర్ రెడ్డి


మన
మహేశ్వరం
బిజెపి
శ్రీరాములన్న..
• బిజెపికే ఓటు వేద్దాం - ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం.
• మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడదాం...
మహేశ్వరం శాసనసభ నియోజకవర్గం–నమూనా బ్యాలెట్
వ.నెం.
అభ్యర్థి పేరు
ఫోటో
గుర్తు
1
అందెల శ్రీరాములు యాదవ్
2
3
4
5
6
7
8
9
10
S. No.
1
పోలింగ్ తేది:
30-11-2023
సమయం
ఉ: 7-00 గం.ల నుండి
సా: 5-00 గం.ల వరకు
అందెల శ్రీరాములు యాదవ్
మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి
VOTE FOR
BJP
కమలం గుర్తుకే మన ఓటు..

పీచర వెంకటేశ్వరరావుకు ఎమ్మెల్యే నివాళి



వెంకటేశ్వరరావు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

చైతన్యపురి: అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్‌ఎస్‌ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, ఉద్యమకారుడు, ఎల్‌బీనగర్‌ నియోజకవర్గానికి చెందిన పీచర వెంకటేశ్వరరావు మృతదేహానికి ఎల్‌బీనగర్‌ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, పలువురు బీఆర్‌ఎస్‌ నాయకులు బుధవారం నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు వారు తమ సంతాపం తెలియజేశారు. అనంతరం వెంకటేశ్వరరావు మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులు అల్వాల్‌కు తరలించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కోతి నర్సిరెడ్డి, రవీందర్‌రెడ్డి, భూపేష్‌రెడ్డి, స్థానిక నాయకులు భవాని ప్రవీణ్‌కుమార్‌, బిచినేపల్లి వెంకటేశ్వరరావు, గండి సన్నీయాదవ్‌, నాగరాజు, విక్కీగౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

నాగోలు: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని ఎల్‌బీనగర్‌ పోలీసులు అరెస్టు చేసి అతడి వద్ద నుంచి 133 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎల్‌బీనగర్‌ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... మన్సూరాబాద్‌ డివిజన్‌ వినాయకనగర్‌లో నివాసం ఉండే కర్రె సుధాకర్‌ బుధవారం అక్రమంగా తన ఇంట్లో మద్యం నిల్వ ఉంచి అధిక ధరకు విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతడి నివాసంపై దాడి చేసి అమెరికన్‌ ప్రైడ్‌ విస్కీ 120 సీసాలు, కింగ్‌ ఫిషర్‌ అల్ట్రా బీరులు 12 సీసాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మలక్‌పేటలో ఓటర్లు 3.17 లక్షలు

300 పోలింగ్‌స్టేషన్లు

- పోలింగ్‌కు సర్వం సిద్ధం
- పోలింగ్‌ స్టేషన్లకు ఈవీఎంల తరలింపు
- పోలీసుల ప్రత్యేక బందోబస్తు



అంబర్‌పేట మున్సిపల్‌ స్టేడియంలో మలక్‌పేట నియోజకవర్గ డీఆర్‌ఎస్‌ సెంటర్‌ వద్ద ఎన్నికల సిబ్బంది



సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఆర్‌ఓ ఉపేందర్‌రెడ్డి

మలక్‌పేట: నియోజకవర్గంలో పరిధిలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారం యంత్రాంగం సిద్ధమైంది. స్థానిక పోలీసులు, ప్రత్యేక పోలీసులతో పాటు కేంద్ర బలగాలు పోలింగ్‌ సెంటర్ల వద్ద బందోబస్తు నిర్వహించనున్నాయి. నియోజవర్గంలో 3,17,866 ఓటర్లు ఉండగా, కొత్త ఓటర్లు 6,042 మంది. వాటిలో పురుషులు 1,60,880, మహిళలు 1,56,972, ఇతరులు 14 మంది ఓటర్లు ఉన్నారు. వీరి కోసం 300 పోలింగ్‌ సెంటర్లు అధికారులు తగిన వసతులతో సిద్ధం చేశారు. గురువారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్‌ ప్రక్రియ కొనసాగనుంది.

పోలింగ్‌ సెంటర్లలో ఏర్పాట్లు..

అంబర్‌పేట మున్సిపల్‌ స్టేడియంలో ఏర్పాటైన మలక్‌పేట నియోజకవర్గం డీఆర్‌సీ (డిస్ట్రిబ్యూషన్‌, రిసెప్షన్‌, కౌటింగ్‌) సెంటర్‌లో 300 పోలింగ్‌ సెంటర్ల కోసం ఎంపికైన అధికారులు, ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. సిబ్బంది కేటాయించిన ప్రాంతాలకు వెళ్లే ముందు ఎన్నికల సామగ్రి,, యంత్రాల పనితీరుపై బుధవారం ఆర్‌ఓ కేవీ ఉపేందర్‌రెడ్డి శిక్షణ, అవగాహన కల్పించారు. స్ట్రాంగ్‌ రూముల్లో భద్రపరిచిన వీవీ ప్యాట్‌ యంత్రాలను పోలింగ్‌ కేంద్రాల వారీగా ప్రిసైడింగ్‌ అధికారులకు అందజేశారు. యంత్రాల పని తీరును నిర్ధారణ చేసి నిర్ణయించిన పోలింగ్‌ సెంటర్లకు ఏర్పాటు చేసిన వాహనాల్లో సిబ్బంది తరలివెళ్లారు. తెల్లవారు జామున 5.30 గంటలకు మాక్‌ పోలింగ్‌ నిర్వహిస్తారు. అనంతరం 7 గంటలకు పోలింగ్‌ ప్రక్రియ ప్రారంభం కానుంది.

ప్రత్యేక పోలింగ్‌ సెంటర్లు...

ఎన్నికల కమిషన్‌ ఆదేశాల మేరకు ఈ దఫా ఎన్నికల ప్రత్యేక పోలింగ్‌ సెంటర్లు ఏర్పాటు చేశారు. మహిళల కోసం-5, ఆదర్శ పోలింగ్‌ సెంటర్లు-5, వికలాంగులకు-1, యువతకు -1 పోలింగ్‌ సెంటర్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల విధుల కోసం 4 ఏఆర్‌ఓలు, 300 మంది బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు 30, మైక్రో అబ్జర్వర్లు 94, సెక్టోలర్‌ ఆఫీసర్స్‌ 29, ప్రిసైడింగ్‌ ఆఫీసర్స్‌ 718, ఇతర ప్రిసైడింగ్‌ ఆఫీసర్లు 718 విధుల్లో నిమగ్నమయ్యారు.

పోలీసుల ప్రత్యే నిఘా...

పోలింగ్‌ సెంటర్ల వద్ద, పరిసర ప్రాంతాలలో పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు. సమస్యాత్మకం, అతి సమస్యాత్మకంగా ఉన్న సెంటర్లు గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు. పోలింగ్‌ సెంటర్‌ పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్‌ అమలులో ఉంటుంది. అవాంఛనీయ ఘటనలు, అల్లర్లు జరగకుండా సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

పోలింగ్‌పై దృష్టి సారించిన అభ్యర్థులు



పోలింగ్‌ ఏజెంట్లకు సూచనలిస్తున్న సుందర్‌రెడ్డి



కార్యకర్తలకు సూచనలు ఇస్తున్న వీరేంద్రబాబు

- ఎన్నికల రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పార్టీ శ్రేణులతో చర్చలు
- ఏజెంట్లకు, అనుచరులకు సూచనలిస్తూ రోజంతా బిజీ

సైదాబాద్‌: గత నెల రోజులుగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంతో బిజీ బిజీగా గడిపిన అభ్యర్థులు ప్రచారం ముగియడంతో బుధవారం వారు పోలింగ్‌ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించారు. యాకుత్‌పురా నియోజకవర్గ బీఆర్‌ఎస్‌ అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి, నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఎన్‌.వీరేంద్రబాబు యాదవ్‌ తమ నివాసాల్లో పార్టీ నాయకులతో పోలింగ్‌ నాడు (గురువారం) ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై చర్చించారు. బూత్‌లో కూర్చునే ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి, దొంగ ఓట్లు పడకుండా చూడాలన్నారు. ఏజెంట్లు వారి రిలీవర్స్‌కు అందజేసేందుకు రిటర్నింగ్‌ ఆఫీసర్ల నుంచి తీసుకున్న అనుమతి పత్రాలను పరిశీలించారు. పోలింగ్‌ బూత్‌ల వద్ద ఎన్నికల నియమాలకు అనుగుణంగా 100 మీటర్ల దూరంలో కౌంటర్‌ ఏర్పాటు చేసి ఓటర్లకు పోలింగ్‌ స్లిప్పులు అందించాలని వారికి సూచించారు. పార్టీ కార్యకర్తలు ఎలాంటి జెండాలు, కండువాలు లేకుండా కాలనీలు, బస్తీల్లో తిరుగుతూ ఓటర్లు పోలింగ్‌ కేంద్రానికి వెళ్లేలా చూసి, పోలింగ్‌ శాతం పెంపునకు కృషి చేయాలన్నారు. పోలింగ్‌లో ఎవరైనా అవకతవకలకు పాల్పడినా, అల్లర్లు సృష్టించాలని ప్రయత్నించినా వెంటనే ఎన్నికల అధికారులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎక్కువ శాతం పోలింగ్‌ అయ్యేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు జాగ్రత్తగా వ్యవహరించాలని వారు సూచించారు.

ఓటేసేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి

ఎల్‌బీనగర్‌: ఓటు వేసే సమయం వచ్చింది. దూరమెంతైనా మీ ప్రాంతానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలి. గురువారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటును వేయవచ్చు. చిన్న పొరపాటుతో ఓటు వేసే అవకాశం చేజార్చుకోవద్దని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నికల సిబ్బంది అందించిన ఓటరు స్లిప్‌తో పాటు ఓటరు గుర్తింపు కార్డును వెంట తీసుకెళ్లాలి. ఓటరు చీటీ అందని వారు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్‌ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించిన 12 రకాల గుర్తింపు కార్డులో ఏదో ఒకటి తీసుకెళ్తే సరిపోతుందని అధికారులు తెలిపారు. వాటిలో ఫొటో ఓటరు జాబితాతో పేరు సరిపోల్చి ఓటేసేందుకు అనుమతిస్తారు. జాబితాలో పేరుంటే గుర్తింపు కార్డు సరిపోతుంది.

వీటిలో ఏదైనా సరే..



- ఆధార్‌కార్డు
- డ్రైవింగ్‌ లైసెన్స్‌
- పాన్‌కార్డు
- పాస్‌పోర్టు
- పింఛన్‌ మంజూరు పత్రం
- దివ్యాంగుల గుర్తింపు కార్డు
- ఫొటో ఉన్న పోస్టాఫీస్‌, బ్యాంకు పాసు పుస్తకం
- కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్‌కార్డు
- ఫొటో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల, లిమిటెడ్‌ కంపెనీల ఉద్యోగి గుర్తింపు కార్డు

నేడు రైతుబజార్‌కు సెలవు

దిల్‌సుఖ్‌నగర్‌: ఎన్నికల సందర్భంగా సరూర్‌నగర్‌ రైతుబజార్‌కు గురువారం సెలవు ఉందని రైతుబజార్‌ ఈఓ స్రవంతి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా శాసన సభకు జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో ఈరోజు రైతు బజార్‌లో ఎలాంటి క్రయ విక్రయాలు జరగవని ఆమె అన్నారు. శుక్రవారం యథావిధిగా రైతుబజార్‌లో క్రయ విక్రయాలు జరుగుతాయన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గుర్తించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



విజ్ఞులైన ఎల్.బి. నగర్ నియోజకవర్గ ప్రజానీకానికీ విన్నపం.
మీరు ఓటు వేసే ఆ క్షణం మనసా ! వాచా!! కర్మణా!!! ఆలోచించండి...



శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు
ఎమ్మెల్యే ఎల్.బి.నగర్ నియోజకవర్గం

ఎల్బీనగర్‌లో అభివృద్ధి జరిగిందా ? లేదా ? గతంలో జరిగిన అభివృద్ధి ఎంత ? ఇప్పుడు జరిగిన అభివృద్ధి ఎంత ? భవిష్యత్తులో జరగబోయే అభివృద్ధి ఎంత ?

ఎల్బీనగర్ నియోజకవర్గంలో గత 5 ఏండ్లలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, ఫ్లై ఓవర్లు, మౌలిక వసతులలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి. మౌలిక వసతులు సమస్యను అధిగమించాం. 2014 ముందు ఇండ్లలో ఇన్వర్టర్లు ఉండేవి. సి.ఎం. కేసీఆర్ గారి ముందు చూపు వల్ల నేడు ఇన్వర్టర్ల బాధ తెలంగాణ ప్రజలకు తప్పింది.

అయితే భవిష్యత్తులో పెరిగే జనాభాకనుగుణంగా, ఈతరం, రాబోయే తరం కోసం చేయాల్సిన పనులు ఇంకా ఉన్నాయి. అవి...

ఎల్బీనగర్‌లోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాలు మరిన్ని కల్పించాలి. వీటితో పాటు వాటర్, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు, కమ్యునిటీ హాళ్లు, ప్లే గ్రౌండ్స్ ఇంకా నిర్మించాలి. ఎల్బీనగర్‌కు ముఖ్యంగా ట్రాఫిక్ రద్దీ తగ్గింపునకు ఫ్లైఓవర్ల నిర్మాణం, చెరువులలో కాలుష్య నివారణ, బడుల్లో మరిన్ని వసతులు, కాలనీలలో బస్తీ దవాఖానాలు, యు.పి.హెచ్.సి.లు ఏర్పాటు చేయాలి.

-: ట్రాఫిక్ :- రాబోయే రోజుల్లో ఎల్బీనగర్‌కు పెను సవాల్ విసిరేది ట్రాఫిక్ సమస్య. ఇది చాలా తీవ్రమైంది. దీనిని పరిష్కరించకపోతే తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతాయి. దీనిని అధిగమించాలంటే అడపా, దడపా కాకుండా ఇప్పటినుంచే సమగ్రమైన ప్రణాళిక రూపొందించుకోవాలి.

ఎల్బీనగర్‌లో అత్యంత ట్రాఫిక్ ఇబ్బందులున్న ప్రాంతాలివి... + రైతుబజార్ - వనస్థలిపురం డివిజన్ + బిఎన్ రెడ్డి నగర్ సర్కిల్ - వనస్థలిపురం డివిజన్ + తెలంగాణ చౌరస్తా - హస్తినాపురం డివిజన్ + సరూర్ నగర్ పోస్టాఫీస్, సరూర్‌నగర్ డివిజన్ / లింగోజిగూడ + గాంధీబొమ్మ - సరూర్‌నగర్ + ఓమ్నీ హాస్పిటల్ దాటాక కొత్తపేట గ్రామం వెళ్లేదారిలో విపరీతమైన ట్రాఫిక్ + ఆనంద్ నగర్ చౌరస్తా - నాగోల్ డివిజన్ + కామినేని హాస్పిటల్ నుంచి మన్సూరాబాద్ వెళ్లే దారిలో విఠల్ రెడ్డి ఇంటిముందు టీ షేప్‌లో విపరీతమైన ట్రాఫిక్ సమస్య + చంపాపేట్ గ్రామంలో రిజిస్ట్రేషన్ ఆఫీస్ జంక్షన్లో విపరీతమైన ట్రాఫిక్.

ఫ్లై ఓవర్లు అవసరం ఉన్న ప్రాంతాలు... + ఆనంద్‌నగర్ జంక్షన్‌లో ఫ్లై ఓవర్ + హస్తినాపురం జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ దాటిన తర్వాత సాగర్ కాంప్లెక్స్ వరకు ఫ్లైఓవర్ + డి మార్ట్, చంపాపేట్ నుంచి బాంటియా ఫర్నిచర్ షాప్ వరకు, బైరామల్ గూడ. ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు ఈ నిర్ణయాలు తీసుకోవాలి. అయితే ఇవి వారం, పది రోజుల్లో జరగవు. ఈ ఫ్లై ఓవర్లు ఆలోచన చేస్తే అది కట్టి, దాని ఫలం ప్రజలకు అందించాలంటే కనీసం 5 నుంచి 7 సంవత్సరాలు పడుతుంది. ప్రస్తుతం 2023లో మనం ఉన్నాం. ఆలోచన చేసి పెట్టాం, ఆచరణలోకి రావడానికి 2030 అవుతుంది.

లైవ్ సెప్టిక్ ట్యాంకులు మన చెరువులు... చేయాలి చెరువుల సుందరీకరణ + బైరామల్ గూడ బండ్ ఏర్పాటు చేశాం, + సరూర్‌నగర్ చెరువు బండ్ నిర్మాణం జరుగుతుంది, + మన్సూరాబాద్ పెద్ద చెరువును బాగా డెవలప్ చేశాం. కానీ వీటిని మరింత బాగు చేసే ముందు, వీటిలోకి వచ్చే డ్రైనేజీ నీటిని మూసీలోకి మళ్లించాలి. ఇందులో వర్షపు నీరు మాత్రమే వచ్చేలా ప్లాన్ చేయాలి. ఇది చేయడానికి కనీసం 3-5 సంవత్సరాలు పడుతుంది. చెరువులలో నీటిని శుద్ధి చేయడానికి సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్.టీ.పి) పెట్టాలి, అప్పుడు చెరువుల్లోని నీరు శుద్ధి అవుతుంది. అప్పుడుగానీ మన చెరువుల దుస్థితి మారదు.

ఈతరానికి, రాబోయే తరానికి ఈ చర్యలు చాలా అవసరం. అలా నీటిని శుద్ధి చేసి, సుందరీకరణ చేయాల్సిన చెరువులు ఇవి.

+ సరూర్‌నగర్ చెరువు + మన్సూరాబాద్ పెద్ద చెరువు + మన్సూరాబాద్ చిన్న చెరువు + నాగోల్ చెరువు + బండ్లగూడ చెరువు + కుమ్మరికుంట చెరువు + హయత్‌నగర్ చెరువు + బాతుల చెరువు + ఫతుల్లాగూడ చెరువు. + లక్ష్మీ భవాని నగర్ కాలనీ (హత్తిగూడ) చెరువు. + బైరామల్‌గూడ చెరువు.వీటిల్లోకి మురుగు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలి, వీటిలో సీవరేజ్ ప్లాంట్లు పెట్టాలి. వీటికి కనీసం 1000 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అంచనా.

-: స్కూల్స్ :- పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు పెంచాలి. అదనపు తరగతులు, మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయాలు కల్పించాలి, టాయిలెట్ల నిర్వహణకు ఒక వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

-: వైద్యం :- ఎల్బీనగర్‌లో బస్తీ దవాఖానాలు ఇంకో ఐదారు ఏర్పాటు చేయాలి. యు.పి.హెచ్.సిలు 2 ప్రాంతల్లో పెట్టాలి. ఆ ప్రాంతాలు...

1. బంజారాబస్తీ దగ్గర - బంజారాబస్తీ, అంబేద్కర్ నగర్, రంగనాయకులు గుట్ట, సుధీర్ కాలనీ, హయత్ నగర్ పాతగ్రామ హరిజన బస్తీవారికి ఉపయోగం ఉంటుంది.
2. ఫతుల్లాగూడలో, దవాఖానా కోసం స్థలం ఇప్పటికే గుర్తించాం, దీనివల్ల ఫతుల్లాగూడ గ్రామం, సర్వే నెంబర్ 58, చుట్టుప్రక్కల పేదలకు ఉపయోగం ఉంటుంది.

సీనియర్ సిటిజన్ భవన నిర్మాణం ఎల్బీనగర్ నియోజకవర్గ సీనియర్ సిటిజన్ల కోసం హయత్‌నగర్‌లో సీనియర్ సిటిజన్ భవన్ కట్టిస్తాం.

కాలుష్య రహిత ఎల్బీనగర్ హరితహారం ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, కాలుష్యాన్ని తగ్గించారు. ఇదే స్ఫూర్తితో ఎల్బీనగర్‌ను వచ్చే ఐదేళ్లలో కాలుష్యరహితంగా చేయాలన్నదే సంకల్పం కావాలి.

ఎల్బీనగర్‌లో ప్రజల అవస్థలు తగ్గించడానికి, మౌలిక వసతులు కల్పించడానికి ఇవి చేయాలి.

మరి వివిధ పార్టీల నుంచి పోటీచేస్తున్న ప్రస్తుత ఎల్.బి.నగర్ అభ్యర్థులకు ఈ సమస్యలపై అవగాహన ఉందా ? వీటిమీద ఆలోచన చేయగలరా ? పరిష్కారం సూచించగలరా ?

కాబట్టి ఎల్బీనగర్ ప్రజలారా ...అవగాహన లేనివారికి, అనుభవం లేనివారికి అధికారం ఇద్దామా ? ఆగం అవుదామా ?

విజన్ ఉండి, అనుభవం కలిగి, అమలు చేసే చిత్తశుద్ధి ఉన్న నాయకున్ని ఎన్నుకుని, అభివృద్ధి అవుదామా ? మీరే ఆలోచించండి, నిర్ణయం తీసుకోండి, మీ అమూల్యమైన ఓటును సరైన అభ్యర్థికి వేయండి.



భవాని ప్రవీణ్
మాజీ కార్పోరేటర్ గడ్డి అన్నారం డివిజన్

పైన చెప్పిన విషయాలన్నింటి మీద సంపూర్ణమైన విషయ పరిజ్ఞానము మరియు విజ్ఞత కలిగిన మన శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి వల్లనే సాధ్యం అని ఎల్.బి. నగర్ ఓటర్లతో పాటు నేను కూడా నమ్ముతున్నాను. కాబట్టి ఈ విషయాలన్నింటినీ పరిగణలోనికి తీసుకొని శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరు. జై తెలంగాణ ....